




Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com

ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 638 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర మంగళవారం 13 జనవరి 2026 పేజీలు : 4 వెల : అమూల్యం








# నల్లమలసాగర్ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు

- పోలవరం ప్రాజెక్టులో మిగిలిన నీటిని తెలంగాణ వినియోగించుకోవచ్చు: చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు తాను వ్యతిరేకించలేదని వెల్లడి



## సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష

పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులు నిర్మించినప్పుడు తాను ఎప్పుడూ అడ్డు చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ఆయన మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. ఎగువ నుంచి విడుదల చేసిన నీటిని పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తరలించి వాడుకుంటే తప్పేమిటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకోవచ్చని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను తాము నిలబెట్టామని, వారిలో విశ్వాసాన్ని కల్పించామని ఆయన అన్నారు. 2025 సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామని అన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా లబ్ధి పొందిన వివరాలను ఆయన పేర్కొన్నారు.రాజధాని అమరావతిని గతంలో శ్మశానం, ఎడారి అని హేళన చేశారని, కానీ ఇప్పుడు అది ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని ఆయన అన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని, అది పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా మనతో పోటీ పడలేదని అన్నారు.త్వరలో భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖ స్టీల్?అబశ్రీశ్రీ ప్లాంటును కేంద్ర ప్రభుత్వం సహకారంతో కాపాడుకున్నట్లు చెప్పారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని స్పష్టం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వచ్చాయని అన్నారు. పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందని అన్నారు.

# ఘనంగా సహృదయ మిత్ర మండలి రజితోత్సవ సభ



పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : 12 జనవరి, 2001వ సంవత్సరంలో పిఠాపురంలో వివేకానందుని జయంతి రోజైన జాతీయ యువజన దినోత్సవం నాడు పురుడు పోసుకున్న సహృదయ మిత్రమండలి స్వచ్ఛంద సేవా సంస్థ 12 జనవరి, 2026 నాటికి 25 వసంతాలు పూర్తి చేసుకుంది. సోమవారం శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలోని శ్రీ చెలికాని భావనరావు సభా సదన్ లో 25 వసంతాల రజితోత్సవ సభ ఘనంగా జరిగింది. మిత్రమండలి అధ్యక్షుడు తోట శ్రీనివాసు అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమం మహిళా కార్యదర్శి పి.గంగా పావని ఆలపించిన “దేశమును ప్రేమించుమన్నా“ అనే గురజాడ వారి గేయంతో ప్రారంభమైనది. గురజాడ అప్పారావు గారి వేషధారణలో వేదికను అలంకరించిన ప్రముఖ వేణుగాన విధ్వంసులు గట్టి శ్రీకృష్ణదేవరాయలు సభికులను అలరించారు. కాకినాడ డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు మిత్రమండలి వ్యవస్థాపకులలో ఒకరైన ఊటుకూరి కేశవరావు రజతోత్సవ సావనీర్ ను ఆవిష్కరించారు. ప్రధాన వక్తగా హాజరైన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు కడప వాస్తవ్యులు తవ్వా సురేష్ మాట్లాడుతూ నేటి యువత చిన్న వయసులోనే తాగుడుకు, మత్తు పానీయాలకు బానిసలవుతూ, తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, విద్యార్థులు అలాంటి చెడు వ్యసనాలు మాని, యువజన దినోత్సవం సందర్భంగా వివేకానందుని ఆదర్శంగా తీసుకొని మంచి పౌరులుగా ఎదగాలని యువతకు పిలుపునిచ్చారు. మరో ప్రధాన వక్త మరియు సాహితీ వేత్త అవధానుల మణిబాబు సావనీర్ ను విశ్లేషణాత్మకంగా సమీక్షించారు. ఈ పుస్తకంలో సంఘ చరిత్ర మాత్రమే కాక, చారిత్రక విషయాలు, సైన్స్, సాహిత్యం, కళలు, పీఠికాపుర చరిత్ర మొదలగు ఎన్నో అంశాలతో కూడిన విజ్ఞాన భాండాగారంగా తనకు తోచుచున్నదని కొనియాడారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ పి.ఎన్.రాజు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సోమరితనాన్ని విడనాడాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కష్టించే తత్వాన్ని అలవరుచుకోవాలని అప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని పిలుపునిచ్చారు. రజితోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, గీతాలాపన పోటీలలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో విజేతలైన 24 మంది విద్యార్థులకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం, పుస్తకాలను బహుకరించారు. ఈ పోటీలలో భాగస్వామ్యులైన విద్యార్థులందరికీ వారి ప్రధానోపాధ్యాయుల ద్వారా ప్రశంసా పత్రాలు అందజేస్తామని నిర్వాహకులు తెలియజేశారు. 25 సంవత్సరాలుగా మిత్రమండలికి సహాయ సహకారాలు అందిస్తున్న 25 మంది ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యరాయ గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి కొండేపూడి శంకరరావు, ఆంగ్ల అధ్యాపకులు కట్టా కృష్ణారావు, కాకినాడ జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు కేఎంఎంఆర్ ప్రసాద్, జెవివి సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ మరియు జాతీయ సైంటిఫిక్ మెజీషియన్ బుద్ధా శ్రీనివాసు, మేకా మన్మధరావు, శ్రీ ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ పి.ఎన్.వసంతా ప్రసాద్, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారులు నామా ఏసుదాసు, వరదా వీరభద్రరావు, సోషల్ వెల్ఫేర్ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ కొమ్మనాపల్లి అప్పారావు, వైద్యులు నక్కా సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు పోతుల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి చిన్నారి సతీష్, వై.కరుణ కుమార్, ఎం.సుబ్రహ్మణ్యేశ్వర రావు, డి.సాల్మన్ రాజు, నేమిశెట్టి గంగబాబు, కె.వి.ఎస్.ఎస్.ప్రసాద్, పి.కామరాజు, పెండ్యాల సూరిబాబు, జక్కా తాతారావు, సహృదయ మండలి సభ్యులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# యువతకు ఈ పుస్తకం చాలా ఉపయోగకరం

- మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ
- ఆకట్టుకునే వ్యాఖ్యానం పుస్తక ఆవిష్కరణ

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : ఆకట్టుకునే వ్యాఖ్యానం అనే పుస్తక ఆవిష్కరణ స్థానిక శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లా సత్యనారాణ మాస్టర్ శిష్యబృధంచే భరత నాట్యం కార్యక్రమం చిన్నారులచే నిర్వహించబడింది. శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం నందు విశ్రాంత ఉపాధ్యాయులు పైండా శ్రీనివాసరావు రచించబడిన “ఆకట్టుకునే వ్యాఖ్యానం చేయడం ఎలా“ అనే పుస్తకాన్ని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకుడు,మాజీ శాసనసభ్యుడు ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ చే ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బాదం ఉదయ సూర్యప్రకాశ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ మాట్లాడుతూ పైండా శ్రీనివాసరావు రచించిన ఆకట్టుకునే వ్యాఖ్యానం చేయడం ఎలా అనే పుస్తకం యువతకు చాలా ఉపయోగకరంగా ఉండటమే కాకుండా ఉపాధి కూడా కల్గిస్తుంది అని అన్నారు.

2


NANDA GOKULAM
SARPAVARAM - KAKINADA
PONGAL SPECIAL OFFERS - I
AMOUNT PAID 50 % ARE ELIGIBLE
BUY -BACK RENT Offer 18 Months
3 BHK (Monthly) 2 ------------- 15,000/-
BHK (Monthly) ------------- 12,000/-
(Rent Will Be Paid For 18 Months)-
5 % TO 10 % Rate Of Discount
Car Parking free worth of ------------- 1,00,000/-
Amenities free worth of ------------- 1,00,000/-
Bank loan & Company EMI Available
PONGAL SPECIAL OFFERS - II
AMOUNT PAID 30 % ARE ELIGIBLE
5 % TO 10 % Rate Of Discount
Car Parking free worth of ------------- 1,00,000/-
Amenities free worth of ------------- 1,00,000/-
Bank loan & Company EMI Available
PONGAL SPECIAL OFFERS - III
AMOUNT PAID 10 % ARE ELIGIBLE
5% TO 10 % Rate Of Discount Bank loan & Company EMI Available
PROJECT OFFERINGS
√ PerSFT - 4999/-
√ Individual Villas -1.26 Cr
√ 2BHK Premium Apartments
√ 3BHK Luxury Apartments
HIGHLIGHTS
√ Quality Constructions
√ Gated Community Living
√ Modern Amenities
√ Limited Pongal Benefits
SRI ADITYA DEVELOPERS
KAKINADA
T&C
Limited Units Available



# యువతకు ఈ పుస్తకం చాలా ఉపయోగకరం



, ఇటువంటి ఉపయోగకరమైన పుస్తకాలు మరెన్నో రచించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. పుస్తక సమీక్షకులుగా వారణాసి కామేశ్వర శర్మ, కొమ్మనాపల్లి అప్పారావు, ఎస్.వి.వాసుదేవరావు, టి.సుబ్బారావు, మేకా మన్మధరావు చక్కని విశ్లేషణతో సభికులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా రచయిత పైండా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యాశాఖలో అనేక కార్యక్రమాలలో పాల్గొన్న అనుభవాలను క్రోడీకరించి వాటిని నేటి తరానికి ఉపయోగపడేలా ఈ పుస్తకం రూపకల్పన చేయటం జరిగిందని, దీనిని యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఆవిష్కరణ కర్త ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ రచయిత పైండా శ్రీనివాసరావు వారి సతీమణిని సత్కరించటం జరిగింది. అలాగే ముఖ్య అతిథి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మని సభ్యులు అందరూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ఆకట్టుకునే వ్యాఖ్యానం చేయడం ఎలా అనే పుస్తకాన్ని ముఖ్య అతిథి మరియు రచయిత చేతుల మీదగా అందచేశారు.

ఈ కార్యక్రమంలో సభా నిర్వాహకులు కె.వి.ఎస్.ఎస్.ప్రసాద్, దువ్వాడ శాల్మారాజు, వరదా వీరభద్రరావు, మన ఊరు మన బాధ్యత అధ్యక్ష, కార్యదర్శులు కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, టి.సుబ్బారావు, తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి చిన్న, పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్, పార్టీ నాయకులు, పుర ప్రముఖులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేద్దాం

**-సమావేశంలోమాట్లాడుతున్న.సమన్వయకర్త బుట్ట రేణుక. కె.ఆర్. మురహర రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు**

ఎమ్మిగనూర్ జనవరి 12

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా స్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా జిల్లా స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఇన్చార్జులు, నియోజకవర్గ సమన్వయకర్తలు,పార్లమెంట్ సమన్వయకర్త, పార్టీ రాష్ట్ర స్థాయి రాజుజ, జజుజ సభ్యులు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బి

ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం పార్టీ ప్రియతమ నాయకులు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీల నిర్మాణాన్ని వేగవంతం చేయడం. నిర్ణీత గడువులో కమిటీల ఏర్పాటు పూర్తి చేసి, వాటిని డిజిటలైజేషన్ చేయడం ద్వారా ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు కార్డు అందించి, పార్టీ వ్యవస్థలో వారికి స్పష్టమైన గుర్తింపు, బాధ్యత కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించబడింది. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్.వి. మోహన్ రెడ్డి జిల్లా అబ్జర్వర్ శ్రీ గంగుల ప్రభాకర్ రెడ్డి నంద్యాల జిల్లా అధ్యక్షులు శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి జోనల్ ఇన్చార్జ్ శ్రీ చల్లా మధుసూదన్ ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక ఆదోని మాజీ ఎమ్మెల్యే శ్రీ వై సాయి ప్రసాద్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ రాజీవ్ రెడ్డి పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కంగాటి శ్రీదేవమ్మ ఆలూరు నియోజకవర్గ యువ నాయకులు శ్రీ చంద్రశేఖర్ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ శాసన మండలి సభ్యులు శ్రీ మధుసూదన్.బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీ ముగతి వీరుపాక్షి రెడ్డి చేనేత జిల్లా అధ్యక్షులు శ్రీ యం.కె. శివప్రసాద్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యు.కె. రాజశేఖర్ తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక




మాట్లాడుతూ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక సాధారణ రాజకీయ పార్టీ కాదని, ఇది ప్రజల నమ్మకం, ప్రజల ఆశయాలపై నిలబడి నడుస్తున్న ఉద్యమమని అన్నారు. పార్టీ స్థాపన నాటి నుంచి గ్రామస్థాయి కార్యకర్త నుంచి అగ్ర నాయకత్వం వరకుఅందరూఅంకితభావంతో పనిచేయడం వల్లే పార్టీ ప్రజల్లో అపారమైన విశ్వసనీయతను సంపాదించుకుందని తెలిపారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం, దృఢమైన నాయకత్వంతోనే ఈ రోజు సంస్థాగత నిర్మాణానికి ఇంత ప్రాధాన్యం లభిస్తోందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీల నిర్మాణం పూర్తయితేనే పార్టీ మరింత బలపడుతుందని, ప్రతి కార్యకర్తకు పార్టీ వ్యవస్థలో బాధ్యతతో కూడిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల డిజిటలైజేషన్ ద్వారా ప్రతి కార్యకర్త వివరాలు పార్టీ అధికారిక రికార్డుల్లో నమోదు అవుతాయని, దీని ద్వారా గుర్తింపు కార్డులు అందించడంతో పాటు భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇది ఉపయోగపడుతుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా సాగుతోందని ఆమె తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్షంపై అక్రమ కేసులు, రాజకీయ వేధింపులుకొనసాగుతున్నప్పటికీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. జగనన్న పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త



యొక్క బాధ్యత అని ఆమె తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలు ఐక్యంగా, క్రమశిక్షణతో ప్రజల మధ్య నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అందరూ అంకితభావంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. చివరగా ఈ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన జిల్లా నాయకత్వానికి, నియోజకవర్గ ఇన్చార్జులు, సమన్వయకర్తలు, పార్టీ శ్రేణులందరికీ బుట్టా రేణుక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# భీమాబాయి మహిళా మండలి కార్యాలయంలో పౌష్టికాహార కిట్లు పంపిణీ చేసిన దాట్ల సుబ్బరాజు

తాళ్లరేవు, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : తాళ్లరేవు మండలం భీమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధనం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఏడు మండలాలలో వారిని ఎంపిక చేసి సుమారు 618 మందిని లబ్ధిదారులకు అందచేయుట జరిగింది. ఒక కిట్ విలువ సుమారు రూ.900లు ఉంటుందని, కిట్లో తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు ఉంటాయని, దీంతో లబ్ధిదారులకు కొంత ఆసరాగా ఉంటుందని అధ్యక్షురాలు నందివర్ధనం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థ 1995లో ప్రారంభించబడి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, మహిళలకు అవసరమైన అనేక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని, కరోనా సమయంలో కూడా తమ సంస్థ ద్వారా అనేక సహాయ కార్యక్రమాలు చేశామని సంస్థ యొక్క సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ భీమా భాయి మహిళా మండలి ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సంస్థ పేద ప్రజలకు మహిళలకు అవసరమైన కార్యక్రమాలు చేయాలని కోరారు. మన ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, దాన్ని ప్రజలు గుర్తించాలని, గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని కుంటుపడేలా చేశారని ముఖ్యమంత్రి శతవిధాల ప్రయత్నం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని దాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. ప్రజలందరికీ సంక్రాంతి పండుగకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకు మూడి లక్ష్మణరావు, టిడిపి మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కట్టా త్రిమూర్తులు, నడింపల్లి వినోద్, మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీను, వాకపల్లి చిరంజీవి, జక్కల ప్రసాద్ బాబు, దున్న సింహాద్రమ్మ, వడ్లమూరి సతీష్, కురిపూడి దుర్గారావు, నిమ్మకాయల సత్యనారాయణ మూర్తి, బండారు దొరబాబు, లంకె నూకరాజు, ఉంగరాల వెంకటేశ్వరరావు, మాజీ ఎం.పి.టి.సి మందపాటి సతీష్, మాజీ ఎంపిటిసి వరదరాజు మహిళా సంఘాలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ముందున్న లిటిల్ స్టార్స్ ట్రస్ట్ - దొంతమూరులో రగ్గుల పంపిణీ

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : పిఠాపురం మండలం దొంతమూరు గ్రామంలో లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పేద మరియు నిరాశ్రయ వృద్ధులు చలి కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఈ సేవా కార్యక్రమాన్ని ట్రస్ట్ చేపట్టింది.




ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ టి.కరుణ్ రాజు మాట్లాడుతూ లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను గమనించిన విశాఖపట్నానికి చెందిన యస్.శివ, లక్ష్మీ ఫ్యామిలీ స్పందించి వృద్ధులకు రగ్గులు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ సంవత్సరం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని, అటువంటి పరిస్థితుల్లో వారికి రక్షణగా ఈ రగ్గులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం కోసం లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యస్.శివ, లక్ష్మీ దంపతులకు ట్రస్ట్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షురాలు టి.రాధ, ట్రస్ట్ ట్రెజరర్ టి.షాలేమ్ రాజు, ట్రస్ట్ డైరెక్టర్ టి.బ్యూలాగ్రేస్, ఉమెన్ వెల్ఫేర్ గ్రూప్స్ ప్రెసిడెంట్ టి.కృపారాణి, బాబు స్టూడియో సూరిబాబు, ట్రస్ట్ సభ్యులు,ఆ ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# నవభారత నిర్మాణంలో మదర్సాల పాత్ర

**- ఆధునీకరణతోనే ముస్లిం యువతకు ఉజ్వల భవిష్యత్తు-(మదర్సాల ఆధునీకరణపై సమగ్రమైన మరియు లోతైన విశ్లేషణతో...)**

విజయవాడ, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 :

భారతదేశ సాంస్కృతిక మరియు విద్యా చరిత్రలో మదర్సాలు శతాబ్దాలుగా అభ్యాస కేంద్రాలుగా వెలుగొందుతున్నాయి. కేవలం మతపరమైన బోధనలకే పరిమితం కాకుండా, సమాజానికి గుర్తింపును, సామాజిక భద్రతను అందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. అయితే, మారుతున్న ప్రపంచీకరణ సాంకేతిక విప్లవం దృష్ట్యా, ఈ విద్యా సంస్థలను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యావేత్తలు మరియు సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆధునీకరణ అనేది సంప్రదాయానికి విఘాతం కాదు, అది యువత సాధికారతకు ఒక బలమైన మార్గం.

**- అక్షరాస్యతలో కీలక పాత్ర - సవాళ్లు**

భారతదేశంలో సుమారు 38,000 మదర్సాలు ఉండగా, అందులో దాదాపు 28,107 అధికారికంగా గుర్తింపు పొందినవి. సుమారు రెండు మిలియన్లకు పైగా విద్యార్థులు ఈ సంస్థల్లో చదువుకుంటున్నారు. ముఖ్యంగా తక్కువ ఆదాయం గల కుటుంబాలకు చెందిన పిల్లలకు ఇవి ఉచిత విద్యను అందిస్తూ దేశ అక్షరాస్యత రేటును పెంచడంలో దోహదపడుతున్నాయి. అయితే ఈ విద్యార్థులు ప్రధాన స్రవంతిలోని ఉద్యోగ మార్కెట్లోకి ప్రవేశించేటప్పుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం, జాతీయ సగటుతో పోలిస్తే ముస్లిం యువతలో నిరుద్యోగ రేటు ఎక్కువగా



ఉండటానికి ఆధునిక విద్యలో ఉన్న అంతరమే ప్రధాన కారణం.

**- ఆధునీకరణ : జ్ఞాన మార్గాల మేళవింపు**

మదర్సా విద్యార్థులకు ఖురాన్ అధ్యయనాలతో పాటు సైన్స్, టెక్నాలజీ, పొలిటికల్ సైన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి అంశాలను బోధించడం ద్వారా వారిని సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు. ఇస్లామిక్ చరిత్రను పరిశీలిస్తే అల్-గజాలి వంటి పండితులు తర్కానికి, విచారణకు ప్రాధాన్యతనిచ్చారు. అదే స్ఫూర్తితో ఆధునిక పాఠ్యాంశాలను బోధించడం వల్ల విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచనా ధోరణి పెరుగుతుంది. ఇది వారిని తప్పుడు ప్రచారాలకు లోనుకాకుండా కాపాడటమే కాకుండా, సామాజిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనేలా ప్రోత్సహిస్తుంది.

**- ఉపాధి అవకాశాలు మరియు ఉన్నత విద్య**

మదర్సాలను స్టేట్ బోర్డ్ లేదా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ఐఓఎస్) తో అనుసంధానించడం ఒక విప్లవాత్మక అడుగు. దీనివల్ల విద్యార్థులు కేవలం మతపరమైన వృత్తులకే పరిమితం కాకుండా, పౌర సేవలు (సివిల్స్), వైద్యం మరియు ఇంజనీరింగ్ వంటి రంగాలలో రాణించగలరు. ఐటీ మరియు వ్యవస్థాపకతలో వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా నిరుద్యోగాన్ని తగ్గించవచ్చు. ఇది విద్యార్థుల డ్రాపౌట్ రేటును తగ్గించడమే కాకుండా, వారిలో ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతుంది.

**- సామాజిక సామరస్యం - జాతీయ పురోగతి**

ఆధునిక పాఠ్యాంశాల్లో బహువచన చరిత్రను మరియు భారతీయ జ్ఞాన వ్యవస్థలను చేర్చడం వల్ల విద్యార్థుల్లో ఇతర సంస్కృతుల పట్ల సానుభూతి, అవగాహన పెరుగుతాయి. "జ్ఞానం ఎక్కడ ఉన్నా వెతకాలి" అన్న ప్రవక్త బోధనల ప్రకారం, ఆధునిక విద్యను అభ్యసించడం ఒక మతపరమైన బాధ్యతగా గుర్తించాలి. తల్లిదండ్రుల భాగస్వామ్యం మరియు ప్రభుత్వ స్కాలర్షిప్ల ద్వారా ఈ పరివర్తనను మరింత వేగవంతం చేయవచ్చు. మదర్సాల ఆధునీకరణ అనేది నియంత్రణ కోసం కాదు, అది యువతను తారుమారు చేసే శక్తుల నుండి రక్షించడం కోసం. బలమైన నైతిక విలువలతో పాటు ఆధునిక విజ్ఞానం కలిగిన ముస్లిం పౌరుడు భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఒక గొప్ప ఆస్తి. ఈ సమగ్ర మార్పు దేశ భద్రతను పటిష్టం చేయడమే కాకుండా, సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేస్తుంది.

# ఎరుమేలిలో ఆలంగట్టు యోగంపేట తుళ్ళల్ వేడుకలు

## - పాల్గొన్న ఏబిఏపి జాతీయ అధ్యక్షుడు అయ్యప్ప దాస్



గోదావరి ఖని, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : చారిత్రాత్మకమైన ఆలంగట్టు యోగం పేట తుళ్ళల్ వేడుకలు ఎరుమేలిలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి అని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర పిఆర్ఓ జనగామ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షుడు కె.అయ్యప్ప దాస్ పాల్గొన్నారు. ఆకాశంలో వెండి నక్షత్రాన్ని దర్శించుకుని, వలయాకారంలో తిరుగుతున్న కృష్ణ గరుడ పక్షికి (గరుత్మంతుడు) నమస్కరించిన తర్వాత ఆలంగాట్టు బృందం తమ పేట తుళ్ళల్ యాత్రను ప్రారంభించింది.

శబరిమల స్వామి భక్తజన సంఘం మరియు ఆలంగాడ్ యోగం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుక ఎరుమేలి కొచ్చంబలం నుండి వలియాంబలం వరకు సంప్రదాయ బద్ధంగా సాగింది. ఈ ఊరేగింపులో పెరియోన్ రాజేష్ పురయాట్టి కలరి, కాంబిల్లి కారణవర్ కాంబిల్లి శంకరన్ వేణుగోపాల్‌తో పాటు ఇతర కళాకారులు దేవదాస్, అయ్యప్పన్, అనిల్ చంద్ర అజయ్, తట్టమ్మై ప్రసాద్ మరియు మణికంఠన్ పాల్గొన్నారు. దీనికి నిర్వాహకులు కె.అయ్యప్ప దాస్, షాజీ మూతేడన్, సంతోష్ నిలయాదత్, సుధి, శ్రీనివాసన్, కళాధరన్.ఏసి, ఎం.జి.హరీష్, కుట్టిప్పుళ మోహనచంద్రన్ స్వామి మరియు ఇతరులు నాయకత్వం వహించారు.

# అండర్ - 7 ఓపెన్ & గర్ల్స్ చెస్ సెలక్షన్స్- 2026 మరియు విశాఖ డిస్ట్రిక్ట్ ఓపెన్ చెస్ టాలెంట్ హంట్ ఛాంపియన్స్

విశాఖపట్నం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : విశాఖ జిల్లా అండర్ -7 ఓపెన్ & గర్ల్స్ చెస్ సెలక్షన్స్ - 2026 మరియు విశాఖ డిస్ట్రిక్ట్ ఓపెన్ చెస్ టాలెంట్ హంట్ టోర్నమెంట్, కాస్మోస్ ప్రైమరీ స్కూల్, పెందుర్తి వేదికగా, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణి చెస్ అకాడమీ ద్వారా నిర్వహించబడింది. ఈ పోటీలో గెలిచి నిలిచిన మొదటి రెండు స్థానాల్లో ఓపెన్ & గర్ల్స్ ఏపి స్టేట్ అండర్ - 7 ఓపెన్ & గర్ల్స్ చెస్ చాంపియన్షిప్ విశాఖ జిల్లా నుంచి అర్హత సాధించి రాష్ట్రంలో చదరంగం ఆడుటకు ప్రాతినిధ్యం వహిస్తారు. విశాఖ జిల్లా డిస్ట్రిక్ట్ ఓపెన్ చెస్ హంట్ టోర్నమెంట్ రూ.30వేలు క్యాష్ ప్రైస్ తో కాస్మోస్ ప్రైమరీ స్కూల్ పెందుర్తి వేదికగా ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణి చెస్ అకాడమీ ద్వారా నిర్వహించబడింది. వివిధ కేటగిరిలో ఈ ఓపెన్ క్రీడాకారులు ముఖ్య అతిథులు: కాస్మాస్ ప్రైమరీ స్కూల్ డైరెక్టర్ పీల బాలాజీ, ఆల్ విశాఖ





చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రంగాల బాబురావు, డాక్టర్ కనకాల ఫ్రేమ్ కుమార్, డాక్టర్ కనకాల శిరీష, మణి చెస్ అకాడమీ డైరెక్టర్ ఎస్.కమలేశ్వరరావు, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ టోర్నమెంట్ డైరెక్టర్ అండ్ సెక్రటరీ ఎస్.మణికంఠరావు, చీఫ్ ఆర్బిటర్ ఎం.వీ.ఎస్.ప్రసాద్ చేతులపై బహుమతులు అందుకున్నారు.

**తుది ఫలితాలు**:- అండర్ - 7 సెలక్షన్. 1,అభినవ్ విద్యా భూషణ్, 2, విక్యత్.బి 1,గీతిక గురుగుబిల్లి 2,వేముల ప్రహర్షిత

**తుది ఫలితాలు**:- డిస్ట్రిక్ట్ ఓపెన్ చెస్. 1,లంక మార్తండ కుమార్, 2,ప్రశాంత్.కె, 3,చంద్రశేఖర్.ఎస్, 4,భాస్కర రావు బలగ, 5,స్వరాజ్ సదాశివుని, స్కూల్ టీచర్స్, ఆర్గనైజర్స్ మరియు పేరెంట్స్ పాల్గొన్నారని మణి చెస్ అకాడమీ డైరెక్టర్ ఎస్.కమలేశ్వరరావు తెలియజేశారు.




# మాంజాదారాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ కు పిర్యాదు

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : కాకినాడ జిల్లాలో నిషేధ మాంజాదారాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ కో కన్వీనర్ మణికుమార్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల చైర్మన్ వెంకటేశ్వరరావు కోరారు. కాకినాడ కలెక్టరేట్లో మరియు పిఠాపురం పాడ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాంజదారాలు చాలా ప్రమాదకరమని ఈ ప్రమాద మాంజా వల్ల చాలామంది చనిపోయారని పలువురు గాయాల పాలయ్యారని పక్షులు చనిపోతున్నాయి అని తెలిపారు. 2024 సంవత్సరంలో హైదరాబాదులో భారత్ ఆర్మీ నాయక్, కాగితాల కోటేశ్వర్ రెడ్డి ఈ మాంజా దారాల వల్ల మరణించారని వారు గుర్తుచేశారు. అన్నమయ్య జిల్లాలో గాలిపటం ఎగరవేస్తూ మాంజా దారం కరెంటు తీగలకు తగిలి బాలుడు మృతి చెందిన ఘటనను అధికారులకు వివరించారు. మాంజా దారాల వల్ల ప్రమాదం పొంచి ఉందని గాలిపటాలు అమ్ముతున్న దుకాణాలలో అధికారులు తనిఖీ నిర్వహించి మాంజా దారాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ప్రజలు కూడా బాధ్యత వహించాలని నిషేధిత మాంజా ఎవరు కొనవద్దు అని కోరారు.




# ప్రపంచ తెలుగు వేదికపై ప్రతిష్ఠాత్మక "ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం"తో వెంకప్ప భాగవతులకు ఘన సత్కారం

గుంటూరు, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు మాస్ట్రో డా. గజల్ శ్రీనివాస్ సారథ్యంలో పి.రామచంద్ర రాజు ముఖ్య సమన్వయకర్తగా గుంటూరులో 2026 జనవరి 3, 4, 5 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించిన మూడవ ప్రపంచ తెలుగు మహాసభల రెండవ రోజు త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లూ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా అనేక రంగాల దిగ్గజుల సమక్షంలో "ఆంధ్ర సారస్వత సేవా పురస్కారం" అందుకోవడం తనకు జీవితంలో మరిచిపోలేని కృతజ్ఞతా పూర్వక అనుభూతి. సాంస్కృతిక రంగంలో తాను అంకితభావంతో చేసిన, చేస్తున్న సేవలను గుర్తించి, ఇంత ప్రతిష్ఠాత్మకమైన గౌరవాన్ని ఇంత గొప్ప అంతర్జాతీయ వేదికపై ప్రసాదించడం తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ అపూర్వ గౌరవాన్ని అందించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడు మాస్ట్రో డా. గజల్ శ్రీనివాస్ కు, అలాగే పరిషత్తు కార్యవర్గ సభ్యులందరికీ తన హృదయాంతర కృతజ్ఞతలు తెలియజేశారు. కర్ణాటక శాసనసభ మాజీ స్పీకర్ రమేష్ కుమార్, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, మహావధాని పద్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మ తదితర మహనీయుల సన్నిధి ఈ సత్కారాన్ని మరింత గౌరవప్రదంగా మలిచింది. మారిషస్ దేశ అధ్యక్షుడు, నాలుగు రాష్ట్రాల గవర్నర్లు, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు, పండితులు, కవులు, కళాకారులు, వివిధ దేశాల తెలుగు సంఘాల ప్రతినిధుల హాజరు ఈ మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను నిజంగా "నభూతో న భవిష్యత్" అనే స్థాయికి చేర్చిందన్నారు. ఈ పురస్కారం తన వ్యక్తిగత కృషికే కాకుండా, ఈ ప్రయాణంలో తనతో పాటు నడిచిన మిత్రులు, సహచరులు, భాగస్వాములు, మార్గదర్శకులు, మీడియా మిత్రులకు మరియు సమాజ సభ్యుల సమిష్టి అంకితభావానికి గుర్తింపు అన్నారు. ఈ గౌరవం తనను మరింత సేవాభిముఖుడిగా నిలిపే ప్రేరణగా నిలుస్తుంది అని భావిస్తున్నానన్నారు.




# షాదిఖానా నిర్మాణం పూర్తి ఎప్పుడు.

## డాక్టర్ షేక్ మహబూబ్ వలి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ -షాదిఖానా నిర్మాణం గురించి ఏందుకు పట్టించుకోవటం లేదు?

మార్కాపురం, సింహగర్జన ప్రతినిధి, జనవరి 12 : మార్కాపురం పట్టణం నడిబొడ్డున ఉన్న షాది ఖానా నిర్మాణం పూర్తి ఎప్పుడు. మార్కాపురం పట్టణం కంభం సెంటర్లోని షాదిఖానా నిర్మాణం రెండు దశాబ్దాలు గడిచిన ఇంతవరకు పూర్తి కాకపోవడం బాధాకరం. ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కేంద్రం అయినా మార్కాపురం పట్టణంలో సుమారు 25 వేలకు పైగా ముస్లింల చిరకాల కల అయినటువంటి షాది ఖానా నిర్మాణం పూర్తి చేసేది ఎప్పుడు అంటూ మీడియా ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మార్కాపురం పట్టణం లోని మరియు చుట్టుపక్కల పేద ముస్లింల ఇండ్ల వద్ద వివాహాలు చేసుకునేందుకు అవసరమైన స్థలం లేక కళ్యాణ మండపంలో వివాహాలు చేసుకొనే అవసరమైన ఆర్థిక స్తోమత లేక చాలీ చాలని ప్రదేశాల్లో వివాహాలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకింది. ఈ షాదిఖానా నిర్మాణం కోసం మూడు పర్యాయాలు శంకుస్థాపనలు చేసిన ఇంతవరకు షాదిఖాన నిర్మాణం పూర్తి కాకపోవడం చాలా బాధాకర మైన విషయం.

మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి గారి హయాంలో, మాజీ ఎమ్మెల్యే మరియు ప్రస్తుత ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారి హయాంలో, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి గారి హయాంలో మూడుసార్లు ఈ షాదిఖానా నిర్మాణం కోసం శంకుస్థాపనలు జరిగాయి.





ప్రభుత్వం మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడుతుందని చెప్పడం తప్ప ఈ రెండు పార్టీలు అధికారంలో వచ్చాక కూడా ఈ షాదిఖానా నిర్మాణం పూర్తి చేయకపోవడం ఏమిటి? ఈ షాదిఖానా మొదటి హయంలో శంకుస్థాపన చేసిన తర్వాత పుట్టిన పిల్లలకు ఓటు హక్కు కూడా లభించి వారు 2024 జనరల్ ఎలక్షన్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంటే మీరు గమనించగలరు దాదాపు రెండు దశాబ్దాలకు పైగా విషాదిఖాన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఇంతవరకు షాదిఖానా నిర్మాణం పూర్తి చేయలేకపోవడం మైనార్టీల పట్ల ఎంత అభిమానం ఉందో మనం గమనించాలి?

?

మైనార్టీల సంక్షేమం కోసం మేము పాటుపడుతామంటూ చెప్పడం కాదు మీ కళ్ళ ముందు ఉంది ఈ పట్టణ ముస్లింల షాది ఖానా నిర్మాణం? గతంలో ఉన్న ప్రభుత్వం రెండు కోట్లు లేదా పైగా నిధులతో పైన భావన నిర్మాణ స్లాపు పైకప్పులు పనులు పూర్తి చేసింది.

**- కూటమి ప్రభుత్వం పరిపాలన 18 నెలలు కావొస్తుంది**

మిగిలిన 42 నెలల సమయం కూటమి ప్రభుత్వం దగ్గర ఉంది. కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లా కేంద్రంలోని మార్కాపురం పట్టణ ముస్లిం మైనారిటీల పట్ల శ్రద్ధ వహించి మార్కాపురం పట్టణంలోని షాదిఖానా నిర్మాణాన్ని పూర్తి చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి గారు మాట్లాడుతూ పేర్కొనడం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త షేక్ సైదా గారి ఆదేశాల మేరకు మార్కాపురం జిల్లా ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ గారికి షాదిఖానా నిర్మాణ పనులు పూర్తి చేయాలని తమరు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి మైనారిటీ ల సమస్యలు పరిష్కరించ వలసిందిగా కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వరంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్లా, షేక్ ఖాసిం, షేక్ రబ్బానీ, షేక్ ఇమ్రాన్, షేక్ అల్తాఫ్, పి.కరిముల్లా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కావలిలో 'మన శంకర్ వరప్రసాద్గ సినిమా హంగామా

## -అభిమానులతో కలిసి సినిమా వీక్షించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..

కావలి,
మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన "మన శంకర్ వరప్రసాదు సినిమా కావలిలో ఘన విజయంతో ప్రదర్శితమవుతూ అభిమానుల్లో విపరీతమైన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా కావలి పట్టణంలో సినిమా హంగామా అంబరాన్ని అంటింది.సినిమా వీక్షణకు కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి హాజరు కావడంతో వెంకటేశ్వర సినిమా హాల్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది.ఎమ్మెల్యే థియేటర్‌కు చేరుకునే ముందు పెద్ద ఎత్తున అభిమానులు మేళతాళాలు, డప్పుల నడుమ ఘన స్వాగతం పలికారు.చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో హోరెత్తించారు.ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి చిరు, పవన్ అభిమానులు పూలమాలలు వేసి ఆత్మీయ స్వాగతం పలికారు. మేళతాళాల మధ్య



అభిమానుల మధ్యకు చేరిన ఎమ్మెల్యేఅభిమానులతో కలిసి సినిమా తిలకించారు. థియేటర్‌లో "బ్లాక్ బ్లస్టరో బ్లాక్ బ్లస్టరు అంటూ అభిమానుల కేరింతలు, జై చిరంజీవి నినాదాలతో వాతావరణంమారుమోగింది.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అభిమానులకు స్వయంగా తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి కి, దర్శకుడు అనిల్ రావిపూడికి ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా ప్రత్యేక




అభినందనలు తెలియజేశారు. తెలుగు సినిమా పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని, మంచి సినిమాలు ప్రేక్షకులను అలరించాలనిఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిరు, పవన్ అభిమానులు,పార్టీ నాయకులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సినిమా విజయోత్సవాన్ని సంబరంగా జరుపుకున్నారు.కావలిలో "మన శంకర్ వరప్రసాదు సినిమా సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

## -- మహిళల కళాత్మక ప్రతిభకు ఘన ప్రశంసలు..



కావలి,
కావలి పట్టణంలోని ూూూ గ్రౌండ్ నందు కావలి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డిహాజరయ్యారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి కావలి క్రికెట్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు ఘన స్వాగతంపలికారు.అనంతరం ఎమ్మెల్యే ూూూ గ్రౌండ్‌లో మహిళలు వేసిన వివిధ రకాల రంగురంగుల ముగ్గులను దగ్గరగా పరిశీలించారు. సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా,కళాత్మకంగా రూపొందించిన ముగ్గులను చూసి మహిళల ప్రతిభను ఎమ్మెల్యే అద్భుతంగా అభినందించారు.ప్రతి ముగ్గు దగ్గర ఆగి మహిళలతో మాట్లాడి,వారి కళాత్మకతపై ప్రశంసలు కురిపిస్తూ ఫోటోలు దిగారు.సంక్రాంతి పండుగకు ముగ్గులు ప్రత్యేక గుర్తింపని, మహిళల సృజనాత్మకత వల్లే మన సంప్రదాయాలు తరతరాలకు నిలుస్తాయని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయనిఅన్నారు.ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తన చేతుల మీదుగా ప్రైజ్ మనీతో పాటు బహుమతులను అందజేశారు.పాల్గొన్న ప్రతి




మహిళను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలనినిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ సమస్యల చైర్మన్ కండ్లగుంట మధు బాబు నాయుడు, జనసేన నాయకుడు సిద్ధు, టిడిపి నాయకులు విక్రమ్ రెడ్డి,ఆలా శీను, పద్మావతి శ్రీదేవి, కావలి క్రికెట్ క్లబ్ సభ్యులు, పార్టీ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు కావలి పట్టణంలో పండుగ వాతావరణాన్ని సృష్టించి, అందరినీ ఆకట్టుకున్నాయి....

# జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి

కావలి,
ఆత్మవిశ్వాసం,సహనం, దేశభక్తి కలిగి ఉండాలని యువతకు స్వామి వివేకానంద పిలుపునిచ్చారని డిప్యూటీ డిఈఓ,కావలి డివిజన్ జూనియర్ రెడ్ క్రాస్ నోడల్ ఆఫీసర్ యం హరిప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్బంగా జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ యువకుడు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్యం చేరెందుకు కృషి చేయాలని అన్నారు. గత ఆరు నెలలుగా జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పాఠశాలలలో అనేక అవగాహనా కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని, ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ,మారుతున్న సమాజానికి అనుకూలంగా మార్పును ఆహ్వానించని ఏ వ్యవస్థ అయినా పతనం కాక తప్పదు,మార్పు ఒక ప్రవాహం లాంటిది ఆహ్వానిద్దాం అని స్వామివివేకానంద అన్నారని, వారి బోధనలు ఎల్లప్పుడూ, యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు మరియు జూనియర్ రెడ్ క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్న కుమార్, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ జి హరనాథ్, ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి మనోరమ, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు యువకులు రక్తదానం చేశారు.

# పర్యాటకులు భద్రత పై దృష్టి పెట్టాలి!

సింగరాయకొండ,
సంక్రాంతి పండుగ సెలవులు సందర్భంగా సింగరాయకొండ మండలం పాకల బీచ్ కు వచ్చే పర్యాటకులు భద్రతగా ఉండాలని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ (మెరైన్) ఇన్స్పెక్టర్ శివన్నారాయణ చెప్పారు. పాకల, అలగాయపాలెం, రామయ్యపట్నం బీచ్‌లకు వచ్చే సందర్శకులు మద్యం సేవించకుండా భద్రతను దృష్టిలో ఉంచుకుని మెదులుకోవాలన్నారు. పండుగ రోజుల్లో బీచ్‌లకు రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సముద్రంలో ఎక్కువసేపు గడపకుండా ఒడ్డున మాత్రమే స్నానం చేయాలని లోతుకు వెళ్లడం ప్రాణాంతకమని అన్నారు. సముద్రపు అలలు ఎప్పుడూ ఒకేలా ఉండవని, తీరం నుండి లోపలికి లాగే బలమైన ప్రవాహాలు ఉంటాయని ఇటీవల తుఫాన్ల కారణంగా తీరంలో ప్రమాదకర గుంటలు ఉండే అవకాశం ఉన్నందున జాగ్రత్త అవసరమని సూచించారు. మరి ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లల పట్ల కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. యువత ఒంటరిగా లేదా పెద్దలకు తెలియకుండా బీచ్‌లకు వెళ్లవద్దని హెచ్చరించారు

# డాక్టర్ ఉగ్రనరసింహ రెడ్డికి శుభాకాంక్షలు

## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం

కందుకూరు,
కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన శుభసందర్భంగా కందుకూరు మాజీ ఎమ్మెల్యే , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సోమవారం కనిగిరి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్స్ ఇద్దరు ప్రకాశం జిల్లా రాజకీయాల గురించి సుదీర్ఘంగా చర్చించుకున్నారు. శివరాం వెంట నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల మల్లికార్జున రావు , తోకల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కాకాని గోవర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బుర్రా మధుసూదన్

కందుకూరు,
మాజీ మంత్రివర్యులు, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డిని వారి నివాసంలో మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, మరియు కందుకూరు నియోజకవర్గ పరిశీలకులు, నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# కోవూరు గ్రామంలో పారిశుధ్య పనులు

కందుకూరు, మండల పరిధిలోని కోవూరు గ్రామంలో సోమవారం స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామంలో భాగంగా పనులు చేపట్టినట్లు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. వీధి దీపాలు మరమ్మత్తులకు గురైనట్లు గుర్తించి,వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగిందన్నారు. గ్రామస్తులు,ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాధు సుందరరావు పంచాయితీ కార్యదర్శి సిహెచ్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగని కలసిన వర్ల దేవదాసు మాదిగ.

కందుకూరు, పద్మ శ్రీ మందకృష్ణ మాదిగని సోమవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకశీగా కలవడం జరిగింది.కొన్ని సమస్య లను ఆయన దృష్టికి తీసుకొని పోవడంతో పండగ అనంతరం అసమస్యల పరిస్కారం జరుగుతుంది కాబట్టి నాయకులు కార్యాచరణ మొదలు పెట్టి వెంటనే జిల్లాల పర్యటనలకు వెల్లి త్వరగా నిర్మాణం మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు.17వ తేది నుండి పర్యటన లకు వెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.






Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com